# భారత సర్వోన్నత న్యాయస్థానం

20 డిసెంబర్, 1954

## శ్రీ మోనోహర్ దాస్ మొహంతా

## వర్సెస్

## చారు చంద్రపాల్ మరియు ఇతరులు

## (మెహర్ చంద్ మహాజన్ సి. జె.,భగవతి, జగన్నాధదాస్, వెంకటరామ అయ్యర్ మరియు బి. పి. సిన్హా న్యాయమూర్తులు)

*చట్టపరమైన మంజూరుని కోల్పోవడం –ప్రతిపాదిత –అటువంటి ప్రతిపాదన చేసినప్పుడు లేదా చేయలేనప్పుడు–మొహంత్ నుండి చట్టపరమైన మంజూరును కోల్పోయిన నిస్కార్ యొక్క చట్టబద్ధత–వాస్తవం యొక్క రుజువు–వాస్తవం యొక్క నిర్ధారణలు.*

చట్టపరమైన మంజూరును కోల్పోయిన ప్రత్తిపాదిత వ్యక్తికి అనుకూలంగాను, యజమానికి ప్రతికూలంగా ఎవరైతే దావా వేయరో,కానీ మరొకవైపు ఎవరైతే పురాతన మరియు నిరంతర స్వాధీనతను నిరూపిస్తు,శీర్షిక యొక్క నిర్ధారణనుయజమాని నుండి ఎలాంటి సవాలుఎదుర్కనకుండా,మరియు అటువంటి స్వాధీనం,ఒక చట్టపరమైన విషయం లెక్కించుటకు తప్ప, మరియు దావా మంజూరు యొక్క చట్ట పరమైనా మూలంను సూచిస్తుంది.

కానీ ప్రతిపాదిత, కోల్పోయిన చట్టపరమయిన మంజూరు,చట్టపరంగా తిరస్కరించదగిన ప్రతిపాదన కాదు,మరియు న్యాయస్థానం ప్రతిపాదన చట్టపరమైన ఆటంకం కారణంగా దాని ఉనికి లేదని ఊహించలేము, ఎక్కడైతే వ్యక్తులు సమూహంలోని హెచ్చుతగ్గులు ద్వారా దావా చట్టపరమైన ప్రతిపాదన మంజూరుని కోల్పోయినదో, అదేవిధంగా,ప్రతిపాదించినటువంటి మంజూరునిచేయగల సామర్థ్యంగల వ్యక్తి లేనప్పుడు లేదా, ప్రాధేయపడిన మంజూరు చట్ట విరుద్ధమైనప్పుడు, లేదా మంజూరుదారు యొక్క అధికారపరిధికి మించినది అయినప్పుడు చట్టపరమైన మంజూరు కోల్పోవడం జరగదు.

నిస్కార్ ద్వారా కోల్పోయిన చట్టబద్ధమైన మంజూరు యొక్క ప్రత్తిపాదన అస్తల్ లోని మొహంట్ కు అడ్డు కాదు.చట్టబద్ధంగానిస్కార్ మంజూరు చేయడానికి అతను అసమర్థుడు.

వాది యొక్క భూమిశీర్షికను ప్రతివాది తిరస్కరించినప్పుడు, దావానందు అట్టి విషయంను తెలియ పరచుటలో విఫలమైతే, చట్టపరమైన మంజూరు కోల్పోవడంకు సంబందించిన ప్రతిపాదనను ఎవరి శీర్షికను తిరస్కరించారో వెనక కు వెళ్లి ఇప్పుడు తెలియపరచుటకు వీలుకాదు.

న్యాయస్థానం ద్వారా వచ్చిన వాస్తవ నిర్ధారణలు అస్పష్టంగా ఉండకూడదు.

*అటార్నీ-జనరల్ వర్సెస్సింప్సన్ ([1901] 2 Ch. D. 671),రాజా బ్రజా సుందర్ దేబ్ వర్సెస్మోని బెహరామరియు ఇతరులు ([1951]SCR431), బార్కర్ వర్సెస్ రిచర్డ్సన్ ([1821]4 B& Ald. 579),రోచ్డేల్ కెనాల్ కంపెనీ వర్సెస్ రాడ్క్లిఫ్ ([1852]18 Q.B 287), మరియు పళనియప్పచెట్టి వర్సెస్శ్రీనాథ్ దేవసికామోని ([1917]L.R.44 I. A. 147),సూచించబడినది.*

**సివిల్ అప్పీల్ అధికార పరిధి:** సివిల్ అప్పీళ్లు నంబర్ 109 నుండి 115 వరకు 1952.

మున్సిఫ్ 3వ న్యాయస్థానం, బుర్ద్వాన్,సెప్టెంబరు 16, 1944,నాటి డిక్రీల నుండి ఉద్భవించిన 1945 అప్పీల్ డిక్రీ నంబర్లు 1841-1847 నుండి అప్పీల్లో కలకత్తాలోని హైకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ 1950 మార్చి 9వ తేదీ నాటి తీర్పు మరియు డిక్రీ నుండి అప్పీలు పి. కె. ఛటర్జీ, అప్పీలుదారు కోసం.

ఎస్.సి. దాస్ గుప్తా (సుకుమార్ ఘోష్, అతనితో),ప్రతివాదుల కోసం,సివిల్ అప్పీలు నంబర్. 1952 నాటి 109 నుండి 112 వరకు మరియు ప్రతివాదులు,1952 నాటి సివిల్ అప్పీలు నం. 113లో 1, 2(a), 3 మరియు 4 మరియు ప్రతివాదులు 1 మరియు 3 1952 నాటి యొక్క సివిల్ అప్పీళ్ల నం. 114 మరియు 115లో.

1954. డిసెంబర్ 20. న్యాయస్థానం తీర్పును విలువరించిన వారు

**వెంకటరామ అయ్యర్ న్యాయమూర్తి**- అప్పీలుదారు బుర్ద్వాన్లోని రాజ్గంజ్ ఆస్థల్ అని పిలువబడే ఒక మతపరమైన సంస్థకు చెందిన మహంత్, మరియు ప్రస్తుత దావాల అప్పీలు ఆయనచే వేయా బడ్డాయి. ప్రతివాదుల ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొనుటకు లేదా ప్రత్యామ్నాయంలో న్యాయమైన మరియు సమానమైన అద్దెను అంచనా వేయడానికి దావా వేయబడెను. దావా నందు భూములు శాశ్వతంగా స్థిరపడిన బుర్ద్వాన్ ఎస్టేట్లో భాగమైన మౌజా నాలాలో ఉన్నాయని, మాల్ భూములుకు పన్ను మదింపు చేయబడ్డాయని, బుర్ద్వాన్ మహారాజు ద్వారా రాజ్గంజ్ ఆస్థల్ కు200 సంవత్సరాల క్రితం ఆ భూములకు శాశ్వత మొకర్రారీ మంజూరు చేయబడినదని ఫిర్యాదులో ఆరోపించారు. 1931 నాటి పరిష్కార సమయంలో ప్రచురించబడిన హక్కుల రికార్డులో వారు అద్దె రహితంగా తప్పుగా వివరించబడినదని,మరియు ఆప్రవేశం యొక్క బలంతో, వాదిని ప్రతివాదులు భూములనుస్వాధీనం చేసుకోవడాన్ని నిరాకరించారు.తదనుగుణంగా ప్రతివాదులను బహిష్కరించడానికి లేదా

ప్రత్యామ్నాయంగా న్యాయమైన మరియు సమానమైన అద్దెను అంచనా వేయడానికి ఒక డిక్రీని ఆమోదించాలని ప్రార్థించబడింది.

ప్రతివాదులు దావాలను వ్యతిరేకించారు,మరియు ఆ భూములు మౌజా నాలాలోని మాల్ భూములు కావని, తాము బుర్ద్వాన్ జమీందారీలో భాగం కాలేదని, శాశ్వత పరిష్కారం కన్నా, చాలా కాలం ముందు వారి పూర్వీకులకు లఖేరాజ్ ద్వారా మంజూరు చేయబడిందని వాదించారు.బుర్ద్వాన్మహారాజు లేదా అతని కింద దావా చేస్తున్న వాదికిఎలాంటి హక్కులు లేదని మరియు 1931లో హక్కుల రికార్డులో నమోదైనది సరైనది. ప్రతివాదులు తాము మరియు వారి పూర్వీకులు 200 సంవత్సరాలకు పైగా భూములయందు ప్రతికూల శీర్షిక కలిగిన హక్కులు ఉన్నందున, వాది యొక్క దావా కాలపరిమితి ద్వారా నిరోధించబడిందని కూడా అభ్యర్థించారు.

బుర్ద్వాన్లోని శాశ్వతంగా స్థిరపడిన ఎస్టేట్లో ఉన్న తౌజీ నెం. 1లోని మౌజానాలాలో భూములు చేర్చబడ్డాయి,ఎస్టేటు చెల్లించవలసిన పన్ను వసూలును నిర్ణయించడంలో వారి ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకున్నారని,దావాను విచారణ చేసిన బుర్ద్వాన్ జిల్లా మున్సిఫ్ అభిప్రాయపడ్డారు. రాజ్గంజ్ ఆస్థుల్కు అప్పటి బుర్ద్వాన్ మహారాజుచే శాశ్వత మొకర్రారీ మంజూరు చేశారని, మరియు లఖేరాజ్ మంజూరు శాశ్వత పరిష్కారం కన్నా ముందే జరిగిందని ప్రతివాదులు చేసిన విజ్ఞప్తి నిజంకాదు. ప్రతివాదులు ప్రతికూల శీర్షికను నొక్కిచెప్పి యజమానులుగా ఆస్తులను అనుభవిస్తున్నట్లు దావా చేసిన పత్రాలు, దావాభూములకు సంబంధించినవిగా నిరూపించబడలేదని, దావా దారుల మధ్య ఉన్న సంబంధం భూస్వామి మరియు కౌలుదారుకు సంబంధించినదని,కౌలు అనేది నిర్ధారణ కానందున బహిష్కరణకు సంబందించిన డిక్రీని ఆమోదించలేదు కానీ, వాది న్యాయమైన అద్దెకు అర్హులు, మరియు పరిమితిచట్టంలోని ఆర్టికల్ 131 కారణంగ దావా నిరోధించబడలేదు ఫలితంగా, అతను అద్దెకొరకు డిక్రీ మంజూరు చేయబడెను.

ప్రతివాదులు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా బుర్ద్వాన్ జిల్లా న్యాయమూర్తి,న్యాయస్థానంను అప్పీలు ద్వారా ఆశ్రయించారు. దావాభూములు బుర్ద్వాన్ జమీందారీలోని మాల్ భూములని మరియు వాటిని బుర్ద్వాన్ మహారాజా వాదిపై పరిష్కరించారని జిల్లా మున్సిఫ్ అంగీకరించారు,కానీ ప్రతివాదులు మరియు వారి పూర్వీకులు అద్దె చెల్లించకుండా చాలా కాలంగా భూములను స్వాధీనం చేసుకున్నందున,

చట్టపరమైన మంజూరుని కోల్పోయిన ప్రతిపాదన వారికి అనుకూలం అని అతను చెప్పాడు. దీంతో ఆయన దావాలను తోసిపుచ్చారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా, వాది అప్పీలు ద్వారా హైకోర్టును ఆశ్రయించారు. ఇది రెండు అంశాలపై జిల్లా న్యాయమూర్తితో ఏకీభవిస్తూ అప్పీళ్లను కొట్టివేసింది. అయితే ఆర్టికల్ 133(1)(సి) ప్రకారం సర్టిఫికెట్ను మంజూరు చేసింది.), చట్టపరమైన మంజూరుని కోల్పోయినది అనే ప్రశ్న చాలా ప్రాముఖ్యత కలిగిన సమస్యను లేవనెత్తిందని అభిప్రాయపడ్డారు.

మా నిర్ణయం కోసం ఉత్పన్నమైన ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, దిగువ న్యాయస్థానం ప్రతివాదులకు అనుకూలంగా చట్టపరమైన మంజూరుని కోల్పోవడం అనే ప్రతిపాదన సరైనదే అనేది రికార్డ్లో ఉన్న వివరణ ప్రతివాదులకు అనుకూలంగా ఉన్నది. జిల్లా న్యాయమూర్తి అంచనా ప్రకారం ప్రతివాదులు మరియు వారి పూర్వీకులు చాలాకాలంగా కౌలు చెల్లించకుండా భూములను ఆధీనంలో ఉంచుకున్నారని, వారు లఖేరాజ్ గ్రాంట్ కింద ఉన్నారని వాదికి తెలిసే ఉన్నారని నిరంతరం నొక్కిచెప్పారు.ఈప్రశ్నకు సంబంధించి జిల్లా మున్సిఫ్ వివరిస్తూ,ప్రతివాదులు తాము లఖేరాజ్ మంజూరు కింద కలిగి ఉన్నామని వారు చేసిన వాదనలకు, వారి ముందుకు తెచ్చిన పత్రాలు దావా భూములకు సంబంధించినవి కావని పేర్కొన్నారు. జిల్లా న్యాయమూర్తి ఈ నిర్ధారణకు భిన్నంగా, మరియు గమనించబడినది:

"............. వీటిలో కొన్ని స్పష్టమైన పేర్లు ఉన్నాయి,చెరువులు వగైరా,వాటి ద్వారా ఈ పత్రాలలోని కొన్ని భూములు, దావా భూములతో అనుసంధానం చేసి ఉండవచ్చు............ఈ నిర్వహణకు సంబంధించిన ఈపత్రాలు, దావాభూములతో సంబంధం లేనివిగా విస్మరించలేము ".

ఈపరిశీలనలు అస్పష్టంగా ఉన్నాయి. మరియు ఇది దేనికి దారితీయదు, మరియు ప్రశ్నకు సరైన సమాధానంగా గుర్తించలేము. ప్రతివాదులు తమ వద్ద ఉన్న భూములకు సంబంధించి ఎలాంటి పత్రాలను అనుసంధానం చేసేందుకు మాముందు ఎలాంటి ప్రయత్నం చేయలేదు.ఈపరిస్థితుల్లో జిల్లా మున్సిఫ్ వారి నిర్ణయాన్ని అంగీకరించక తప్పదు.

ప్రతివాదులు ఏదైనా వ్యతిరేక శీర్షికను సమర్పించడం గురించి వాదికి అవగాహన ఉందా అనే తదుపరి ప్రశ్నకు,గౌరవ జిల్లా న్యాయమూర్తి, సకారాత్మకమైన సమాధానంను వారి ముందు ఉన్న రసీదులైన A నుండి A-24,

వరకు ఉన్న ఎగ్జిబిట్లపై ప్రతివాదుల సెస్సుల వసూలకు సంబంధించిన రసీదులు. కానీ హైకోర్టు వారు కనుగొనిన విషయాలు మాముందు దాడి చేయబడలేదు,మరియు ఈ పత్రాలలోని విషయాలకు రుజువులు లేవు మరియు అవి కచ్చితంగా మినహాయించబడాలి. ప్రతివాదులు 1931కి ముందు ఏదైనా ప్రతికూల శీర్షికను ఏర్పాటు చేశారనడానికి ఎటువంటి రుజువు లేదు, వాదికి దాని గురించి తక్కువ పరిజ్ఞానం ఉన్నది.అందువల్లప్రతివాదులు మరియు వారి పూర్వీకులు శీర్షికతో అద్దె చెల్లించకుండా చాలాకాలం పాటు స్వాధీనం చేసుకున్నారని మేము గుర్తించలేకపోయాము; కానీ ఇక్కడ మళ్ళీ, ఖచ్చితంగా ఎంతకాలంగా వారి స్వాధీనంలో ఉన్నదో కనుగొనబడలేదు ఈ పరిస్థితిలో ప్రతిపాదించిన చట్టపరమైన మంజూరుని కోల్పోవడం అనేది ప్రశ్న.

పరిస్థితులు మరియు నిబంధనలు క్రింద చట్టపరమైన మంజూరుని కోల్పోయిన ప్రతిపాదనలు బలంగా స్థిర పడ్డాయి. ఒకవ్యక్తి సవాల్ లేకుండా శీర్షిక యొక్క వాదనతో గణనీయమైన కాలంపాటు భూమిని తమ స్వాధీనంలో ఉంచుకొని అనుభవిస్తు ఉన్నట్లయితే, ఇంగ్లాండ్లోని న్యాయస్థానాలు అటువంటి స్వాధీనానికి చట్టపరమైన మూలాన్ని ఆపాదించడానికి మొగ్గుచూపాయి, మరియు వాస్తవాల ప్రకారం శీర్షికలోని వివరణ ద్వారా కొనసాగడం సాధ్యం కాదు, భూమిపై హక్కుఉన్న యజమాని, సూచించిన మంజూరు ద్వారా స్వాధీనం చేసుకొన్నట్టు ఒక అంచనాగా జరిగి ఉండవచ్చు అని భావించవబడినది.కానీ అలాంటి చట్టపరమైన మంజూరు పోయినది. ఈ ప్రతిపాదన పురాతన మరియు నిరంతర స్వాధీనాన్ని భద్రపరచడం కోసం చేసినా, ఇది సహేతుకంగా లెక్కించబడక పోవచ్చు, కానీ అది ఊహాజనిత చట్టము మరియు న్యాయమూర్తులు కాదు, మరియు సాక్ష్యంలోని వాస్తవాలు దీనికి విరుద్ధంగా ఉంటే న్యాయస్తానం దానిని లేవనెత్తవలసిన అవసరంలేదు.ఉనికిలోలేనివాటిని, వాటిపై నమ్మకం ఉందని మంజూరు చేయాలని భావించడం, న్యాయమూర్తి కర్తవ్యంగా భావించకూడదు.అటార్నీ-జనరల్ వర్సెస్ సింప్సన్(1)లో ఫర్వెల్, జె. కాబట్టి దాని తయారీకి ఏదైనా చట్టపరమైన ఆటంకం ఉన్నదా అన్న ప్రతిపాదన కూడా చేయలేదు. అందువల్ల, హెచ్చుతగ్గులకు లోనైన వ్యక్తుల ద్వారా హక్కు దావా చేయబడిన చోట, అటువంటి మంజూరు గ్రహీతగా ఉండటానికి సమర్థుడైన వ్యక్తి లేకుంటే,అది చేయలేమని నిర్ధారించబడింది. అని రాజా బ్రజ సుందర్ దేబ్ వర్సెస్ మోని బెహరా మరియు ఇతరులు (2). అలాగే దీనికి ఎటువంటి ఆస్కారం ఉండదు.

*ప్రతిపాదన, మంజూరు చేసే సామర్థ్యం ఉన్నవ్యక్తి లేకుంటే: (హల్స్బరీస్ లాస్ ఆఫ్ ఇంగ్లాండ్, వాల్యూం. IV, పేజీ 574, పేరా 1074 చూడండి); లేదా మంజూరు చట్టవిరుద్ధం మరియు మంజూరుదారు యొక్క అధికారపరిధికి మించి ఉంటే. [చూడండి బార్కర్ వర్సెస్రిచర్డ్సన్ (1) మరియు ది రోచ్డేల్ కెనాల్ కంపెనీ వర్సెస్ రాడ్క్లిఫ్(2)].*

ఈ సూత్రాల వెలుగులో, కనుగొనబడిన చట్టపరమైన మంజూరుని కోల్పోకవడం అనే ప్రతిపాదన ప్రతివాదులకు అనుకూలంగా భావించబడుతుందా అనేది ఇప్పుడుచూడాలి. కనుగొనబడిన విషయం,ఇప్పటికే చెప్పినట్లుగా, వారు గణనీయమైన కాలం పాటు అద్దె చెల్లించకుండా స్వాధీనంలో ఉన్నారని, అయితే ఇది ఎంతకాలంపాటు అని ఖచ్చితంగా చెప్పలేదు. తమ వ్రాతపూర్వక ప్రకటనలలో,వారు శాశ్వత పరిష్కారానికన్నా ముందు చేసిన లఖేరాజ్ మంజూరు కింద స్వాధీనంలో ఉన్నామని,మరియు 200 సంవత్సరాలకు పైగా ఆ శీర్షిక కారణంగా భూమి తమ ఆధీనంలో ఉన్నదని విజ్ఞప్తి చేశారు. ఈ అభ్యర్థనపై, దావా వేయడానికి 200 సంవత్సరాల ముందు మంజూరు చేయబడినదని భావించబడినది. ఈకేసు వాస్తవాలపై అటువంటి మంజూరును ఊహించే విధానంలో స్పష్టమైన ఇబ్బంది ఉంది. 1793లో బుర్ద్వాన్లోని జమీందారీకి శాశ్వత పరిష్కారం లభించింది మరియు ఆపరిష్కారం నందు దావాభూములు ఎస్టేట్లోని మాల్ లేదా మదింపు భూములలో భాగంగా చేర్చబడిందని అన్ని న్యాయస్థానాలు కనుగొన్నాయి. ఇప్పుడు, ఎస్టేట్ల పరిష్కార పథకం ఏమిటంటే, ఆస్తులు అంచనా ద్వారా వచ్చిన ఆదాయం ఆధారంగా దానిపై చెల్లించాల్సిన రాబడిపన్నును నిర్ణయించడం. మరియు, నిబంధనలు 1793లోని రెగ్యులేషన్ నెం. 8 నందు,అనేక రకాల ఆస్తులకు సంబందించిన వాటిని వ్యవహరించినది.నిబంధనలు సెక్షన్ 36 ప్రకారం "ఖేరాజే (లేదా ప్రజా రాబడి) నుండి మినహాయించబడినా, సముచితమైన అధికారంతో ఉన్నా లేకున్నా, ప్రస్తుతమున్న అన్ని లఖేరాజ్ భూములకు పన్ను అంచనా ప్రత్యేకంగా మరియు స్వతంత్రంగా నిర్ణయించబడుతుంది". అందువల్ల, ఒక ఎస్టేట్లోని భూములను అంచనా వేసినట్లు చూపినప్పుడు, అవి లకేరాజ్ శాశ్వత పరిష్కారం తేదీలో ఉంచబడలేదని అనుసరించాలి.పరిష్కారంమరియు ఒక ఎస్టేట్లోని మదింపు లేదా మాల్ భూములను పూర్వ లఖేరాజ్ మంజూరు పై ఉంచవచ్చని నిర్ధారించడం, 1793లోని నిబంధన నంబర్ 8 లోని సెక్షన్ 36 కి విరుద్ధంగా ఉన్నది. ఇది దీని కోసం బుర్ద్వాన్లోని జమీందారీ మాల్ భూముల్లో దావా భూములు లేవని ప్రతివాదులు విజ్ఞప్తి చేశారు. కానీ ఆ అభ్యర్థన ప్రతికూలంగా ఉంది మరియు అవి జమీందారీ పరిధిలోని మాల్ భూముల్లో భాగమని ఆదాయం అంచనా వేయబడిందని కనుగొనబడింది, మరియు ఆ కనుగొనబడిన విషయం దృష్ట్యా చట్టపరమైన మంజూరు కోల్పోయినది అనే ప్రతిపాదనకు ఆస్కారం లేదు.

ప్రతివాదుల తరఫు న్యాయవాది 1931లో చేసిన హక్కుల రికార్డుపై తనవాదనకు మద్దతుగా దావా భూములను ప్రస్తావించారు. ప్రశ్నలోని ప్రవేశం భూములను "భోగ్ దఖల్ సూత్రే నిష్కార్" అని వర్ణించింది., మరియు "అద్దె లేకుండా ఆధీనంలో ఉంచుకొని,అనుభవించడం"అనిఅనువదించబడింది. ప్రతివాదులు తన ఏజెంట్లలో ఒకరితో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని వాది ఈ నమోదును దాడి చేశారు. న్యాయస్థానాలు, అయితే, అది స్థాపించబడలేదని

అభిప్రాయపడ్డారు, అందువల్ల ప్రవేశాన్ని సరిగ్గా తయారు చేసిన విధంగ ఉందని తీసుకోవాలి. ప్రతివాదులు ప్రవేశం యొక్క ఖచ్చితత్వానికి అనుకూలంగా ఒక బలమైన ప్రతిపాదనను రూపొందించాలని వాదించారు, ఎందుకంటే ఇది సాధారణ వ్యాపార వ్యవహారంలో చేయబడింది మరియు చట్టపరమైన మంజూరుని కోల్పోయిన ప్రతిపాదనలు కొనసాగించడానికి ఇది సరిపోతుందని వాదించారు.ప్రవేశంకుపూర్తి విలువను ఇస్తూ, "నిస్కార్" అనే పదం అద్దె రహిత మంజూరు అర్థమును ఇస్తుందా? పరిష్కరించే అధికారులు పాటించడం కోసం పరిష్కార శాఖ జారీ చేసిన సాంకేతిక నియమాలు మరియు సూచనలలోని రూల్ 37 ప్రకారం, వాస్తవానికి అద్దె చెల్లించని వ్యక్తి ఆధీనంలో ఆస్తి కనుగొనబడితే "నిస్కార్"గా వర్ణించబడాలి., మరియు లేకపోతే సనద్ లేదా దాస్తావేజుల మూలపత్రం అద్దె రహిత శీర్షికతో నివాసి చూపిన, "భోగ్ దఖల్ సూత్రే" (అనుభవం మరియు స్వాధీనం కారణంగా) పదాలను జోడించారు. వ్రాతపూర్వక నివేదికలో (ప్రతివాదులు ఎటువంటి ఉచిత పన్ను మంజూరును సమర్పించలేకపోయినందున వారు (పరిష్కారఅధికారులు) సాధారణ పద్ధతిలో నిష్కర్ హక్కుగా నమోదు చేసారు". వ్రాతపూర్వక నివేదనతో పాటు రూల్ 37 కలిపి చదవడం ద్వారా1931లో హక్కుల రికార్డు ఆ నియమానికి అనుగుణంగా తయారు చేయబడిందని స్పష్టమవుతుంది,మరియు అది అద్దెరహిత మంజూరు అని అర్థం కాదు, కానీ స్వాధీనంలో ఉన్న వ్యక్తి వాస్తవానికి అద్దెను చెల్లించడం లేదు. 'నిష్కార్' అనే పదానికి ఎంత బరువు అయినా జోడించవచ్చు.

ఇతర సందర్భాలలో హక్కుల రికార్డులక్రింద ఈప్రశ్న ప్రతిపాదన కోల్పోయిన, పరిష్కారంకన్నా ముందే లఖేరాజ్ మంజూరు చేయవచ్చా,చేయవలసిన నిర్ధారణ, ఆపదం నుండి తీసుకోబడిన ప్రభావాన్ని అధిగమించదు. మాల్ నుండి లేదా క్రమం తప్పకుండా మదింపు చేయబడిన ఎస్టేట్ నుండి కాబట్టి హక్కుల రికార్డులో నమోదుపై చట్టపరమైన మంజూరుని కోల్పోయిన ప్రతిపాదనను స్థాపించలేమని మేము అభిప్రాయపడుతున్నాము.

ప్రతివాదుల పూర్వీకులకు అనుకూలంగాకోల్పోయిన చట్టపరమైన మంజూరుని ఊహించడంలో ఇతర ఇబ్బందులు కూడా ఉన్నాయి.దావా ఆస్తులు బుర్ద్వాన్, జమీందారీలోని మౌజా నాలాలో భాగంగా ఉన్నాయి, మరియు ప్రతివాదుల పూర్వీకులకు అనుకూలంగా మంజూరు చేయబడితే, అది బుర్ద్వాన్ మహారాజా లేదా రాజ్గంజ్ ఆస్థల్ ద్వారా చేయబడి ఉండాలి. కానీ ప్రతివాదులు తమ వ్రాతపూర్వక నివేదనలో మహారాజా మరియు ఆస్థల్ బిరుదులను తిరస్కరించారు. మరియు వారి అభ్యర్థనలో విఫలమైనందున, వ్యక్తులు చట్టపరమైనప్రతిపాదిత మంజూరు కోల్పోయి, ఎవరి బిరుదును వారు తిరస్కరించారో వాటియందు వెనక్కి తగ్గలేరు.

ఇది ప్రతివాదుల యొక్క అన్ని ఇబ్బందులను తీర్చదు. జిల్లా న్యాయమూర్తి ప్రకారం, దావా ఆస్తులు 200 సంవత్సరాల క్రితం రాజ్గంజ్  ఆస్థల్నందు  ఉన్నది. కాబట్టి, ప్రతివాదుల పూర్వీకులకు అనుకూలంగా ఆస్థల్లో మహంత్ ద్వారా మంజూరు చేయబడి ఉండాలి. కానీ అలాంటి ప్రతిపాదన చేసే ముందు, అతను చట్టబద్ధంగా మంజూరు చేయగలిగినది అని నిర్ధారించాలి. బలవంతపు అవసరం లేదా ప్రయోజనం లేకుంటే మినహా, స్థిరమైన అద్దెకు సంస్థను అన్ని కాలాలకు సంబందించి శాశ్వత లీజును మంజూరు చేయడం, మతపరమైన సంస్థ, మేనేజర్ యొక్క అధికారాలకు అతీతమైనది అని ఖచ్చితంగా చెప్పబడింది. వీడే పళనియప్ప చెట్టి వర్సెస్ శ్రీనాథ్ దేవసికమోని(1) మరియు ప్రస్తుత దావా సందర్భంలో విన్నవించబడినది,శాశ్వత లీజు అంత కూడా కాదు, ఎందుకంటే ప్రీమియం చెల్లించలేదు లేదా అద్దె రిజర్వ్ చేయబడలేదు కాని లఖేరాజ్ మంజూరును ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. అది స్పష్టంగా మహంత్ యొక్క అధికారాలకు అతీతమైనది, మరియు దానికి సంబంధించి కోల్పోయిన చట్ట పరమైన మంజూరును ఊహించలేము. బార్కర్ వర్సెస్రిచర్డ్సన్ (2)లో, ఒక ఈస్మెంట్ దావా వేయబడింది.

రెండు కూడా వివరణ మరియు ప్రతిపాదన రెక్టర్ యొక్క చట్టపరమైన మంజూరును కోల్పోయినది. ఈ దావాను తిరస్కరించడంలో, అబాట్, సి.జె. వారి యొక్క పరిశీలన,  మంజూరును ఊహించలేమని, ఎందుకంటే రెక్టార్కు అలాగే తన వారసుడికి కట్టబెట్టే హక్కు లేదు మరియు అది చెల్లదు. ది రోచ్డేల్  కెనాల్ కంపెనీ వర్సెస్ రాడ్క్లిఫ్(1)లో, డ్యూక్ ఆఫ్ బ్రిడ్జ్వాటర్ లార్డ్ క్యాంప్బెల్ ఉపయోగం కోసం ఒక కంపెనీ తన మిగులు జలాలను మంజూరు చేసిందని భావించమని న్యాయస్థానంను కోరినప్పుడు, సి.జె. "వారు మంజూరు చేసినట్లయితే ఈ అభ్యర్థన నిబంధనలలోని నీటి విషయంలో, అటువంటి మంజూరు చట్టపరంగా చెల్లదు మరియు మంచిది కాదు ", మరియు ఆకారణంగా, అతను ప్రతిపాదనను పెంచడాన్ని నిరాకరించాడు.

మేము కనుగొన్న వాస్తవాల ప్రకారం, ప్రతివాదులకు అనుకూలంగాప్రతిపాదిత చట్టపరమైన మంజూరుని కోల్పోవడాన్ని ఊహించలేమని మరియు వాది వారి ఆధీనంలో ఉన్న భూములు యొక్క న్యాయమైన మరియు సమానమైన అద్దెను అంచనా వేయడానికి అర్హులని మేము అభిప్రాయపడుతున్నాము.

ప్రతివాదుల కోసం గౌరవ న్యాయవాది కూడా పరిమితి యొక్క అభ్యర్థనను లేవనెత్తారు. న్యాయస్థానం ఈ విధంగా తెలిపినది,పరిమితి చట్టంలోని ఆర్టికల్ 131 ప్రకారం దావాలు గడువులోపుగా వేయబడ్డాయని నిర్ధారించాయి ,ఎందుకంటే రికార్డుల తుది పరిష్కారం 16-6-1931న ప్రచురించబడింది.మరియు ప్రస్తుతం ,అద్దెను

అంచనా వేయడానికి  సంస్థ హక్కును స్థాపించడం కోసం దావాలు 12 సంవత్సరాలలోపు దాఖలు చేయబడ్డాయి. ఈ న్యాయస్థానం నందు అప్పీలు చేయడానికి అనుమతి కోసం దరఖాస్తును విచారించిన హైకోర్టు న్యాయమూర్తులు పరిమితి ప్రశ్నపై నిర్ణయం తప్పు అని తమ ముందు సూచించలేదని గమనించారు. ఇప్పుడు మన ముందు వినిపిస్తున్న వాదన ఏమిటంటే, ప్రతివాదుల పూర్వీకులకు అనుకూలంగా అద్దె రహిత మంజూరు లేనందున వారందరూ అక్రమార్కులే, మరియు ఆస్థల్ యొక్క బిరుదు ముగిసినది,చట్టబద్ధమైన కాల పరిమితి కంటే ఎక్కువ కాలం ప్రతికూల స్వాధీనంతో కొనసాగారు.కానీ ప్రతికూల స్వాధీనానికి సంబంధించిన ప్రశ్నను సమస్యకు సంబంధించిన అంశంగా చప్పబడలేదు మరియు న్యాయస్థానం యొక్క తీర్పులలో దాని గురించి చర్చ లేదు. ప్రతివాదులు లఖేరాజ్ మంజూరు కింద తము భూములను కలిగి ఉన్నారని నిర్ధారించిన పత్రాలు దావా భూములకు సంబంధించినవిగా చూపబడలేదని మేము ఇప్పటికే నిర్ధారించాము. మేము ప్రతివాదులు 1931కి ముందు వాదికి తెలిసి అద్దె-రహిత అనుమతి కింద కలిగి ఉన్నారని మరియు వాటన్నింటికి ఎటువంటి రుజువు లేదని కూడా నిర్ధారించాము.గణనీయమైన, అనిశ్చిత కాలం వారు అద్దె చెల్లించాలేదు.అది, వారి ప్రతికూలంస్వాధీనం తెలియచేయడానికి సరిపోదు. 1931లో మాత్రమే ప్రతివాదులు వ్యతిరేక శీర్షికను నొక్కిచెప్పినట్లు స్పష్టంగా చెప్పగలిగారు మరియు దావాలు ఆతేదీ నాటికి గడువులోపు ఉన్నాయి. ఈఅభ్యర్ధనలో ఎటువంటి వాస్తవం లేదు, తదనుగుణంగా తిరస్కరించబడింది.

ఫలితంగా, అప్పీళ్లు అనుమతించబడతాయి, జిల్లా న్యాయస్థానం మరియు హైకోర్టు యొక్క డిక్రీలు రద్దు చేయబడ్డాయి,మరియు జిల్లా మున్సిఫ్కు  సంబంధించినవి ఈన్యాయస్థానంలో మరియు దిగువ రెండు న్యాయస్థానంలలో ఖర్చులతో పునరుద్ధరించబడతాయి.  జిల్లా మున్సిఫ్ యొక్క డిక్రీలు ఆ న్యాయస్థానంలో ఖర్చులకు సంబంధించి నిలుస్తాయి.

అప్పీళ్లు అనుమతించబడ్డాయి.

---